సాక్షి

# యూట్యూబర్ అన్వేష్‌పై కేసు

- డీజీపీ, ఐఏఎస్‌లపై తప్పుడు ఆరోపణలు
- రూ.300 కోట్ల బెట్టింగ్ స్కాంలో ఉన్నారని వీడియో
- సుమోటోగా తీసుకున్న సైబర్ క్రైం పోలీసులు

సాక్షి, హైదరాబాద్: రూ.300 కోట్ల బెట్టింగ్ స్కాంలో ఐఏఎస్ అధికారులు, డీజీపీ ఉన్నారంటూ తప్పుడు ఆరోపణలు చేసిన యూట్యూబర్ అన్వేష్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్ తన 'నా అన్వేషణ'అనే యూట్యూబ్ చానల్ ద్వారా ఒక వీడియోలో.. చేసిన ఆరోపణలను పోలీసులు గుర్తించారు. తన వీడియోలో, తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దానకిశోర్, వికాస్‌రాజు తదితరులు బెట్టింగ్ యాప్ ద్వారా నిధులను దుర్వినియోగం చేశారని, గణనీయమైన ఆర్థిక దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని అన్వేష్ ఆరోపించాడు. ఈ ఆరోపణలు నిరాధారమైనవిగా భావించిన సైబర్ క్రైమ్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని బెట్టింగ్ యాప్‌లపై అన్వేష్ వీడియోలు చేస్తున్నాడు. బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా రూ.1,000 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయని ఆరోపించాడు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంతో లబ్ధి పొందారని ఆరోపిస్తూ.. అనేకమంది టాలీవుడ్ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను అన్వేష్ ప్రస్తావించడం తెలిసిందే.

05/05/2025 | Hyderabad (Hyderabad) | Page : 18
Source : https://epaper.sakshi.com/